నైట్రోజన్ దాని సమ్మేళనాలు

గాలి నుంచి నైట్రోజన్‌ను సంగ్రహించడం

1. గాలిలో నైట్రోజన్ భార శాతం ఎన్నోవంతు?

జ. 3/4 వ వంతు

2. గాలిలో నైట్రోజన్ ఘనపరిమాణ శాతం?

జ. 4/5 వంతు

3. నైట్రోజన్ సమ్మేళనాలు?

జ. KNO_3, $NaNO_3$, NH_4NO_3, యూరియా

4. మొక్కల, జంతువుల కణజాలంలో ముఖ్య మూలకం?

జ. నైట్రోజన్

5. ద్రవీకరించిన గాలి నుంచి అంశిక స్వేదనం ద్వారా తయారు చేసే మూలకం?

జ. నైట్రోజన్

6. ఓ వాయువును పీడనానికి గురిచేసి వ్యాకోచింపచేసి చల్లబరిచే విధానం?

జ. జౌల్ థామ్సన్‌ప్రభావం

7. ద్రవీకరించిన గాలిలో ముఖ్య ఘటకాలు?

జ. నైట్రోజన్, ఆక్సిజన్

8. గాలిని ద్రవీకరించే ప్రక్రియలో మొదట గాలికి ఎంత పీడనాన్ని కలుగజేయాలి?

జ. 200 ఎట్మాస్ఫియర్‌లు

9. ద్రవీకరించిన గాలిని వేడి చేయగా మొదట వాయురూపాన్ని పొందేది?

జ. నైట్రోజన్

10. ప్రయోగ శాలలో నైట్రోజన్‌ను తయారు చేయడానికి ఉపయోగించే పదార్థాలు?

జ. సోడియం నైట్రేట్, అమ్మోనియం క్లోరైడ్

11. నైట్రోజన్ వాయువును వాయు సంగ్రహణ పాత్రలో ఏ పద్ధతి ద్వారా సేకరిస్తారు?

జ. నీటి అధోముఖ స్థాన చలనం

12. అమ్మోనియం నైట్రేట్ (ప్రేలుడు పదార్థం) ఫార్ములా?

జ. NH_4NO_2

13. నీటిలో నైట్రోజన్ కరిగే స్వభావం?

జ. కొద్దిగా కరుగుతుంది

14. నైట్రోజన్ వాతావరణంలో జంతువులు చనిపోవడానికి కారణం?

జ. ఆక్సిజన్ అందదు కాబట్టి

15. నైట్రోజన్‌ను రంగులేని ఘనపదార్థంగా మార్చడానికి అవసరమైన ఉష్ణోగ్రత?

జ. -210.5^oC

16. చర్యాశీలత లేని వాయువు?

జ. నైట్రోజన్

17. నైట్రోజన్‌లో మెగ్నీషియాన్ని మండిస్తే జాడీ గోడలపై ఏర్పడే బూడిద రంగు ఘనపదార్థం?

జ. మెగ్నీషియం నైట్రైట్ (Mg_3N_2)

18. నైట్రోజన్ బాష్పీభవన, ఘనీభవన స్థానం?

జ. BP=-196°C, MP=210°C

19. అమ్మోనియం నైట్రేట్‌ను వేడిచేసి నైట్రోజన్ వాయువు తయారు చేయకపోవడానికి కారణం?

జ. అమ్మోనియం నైట్రేట్ ఓ పేలుడు పదార్థం

20.1. హేబర్ పద్ధతిలో ఉత్ప్రేరకం?

జ. ఇనుము

21.2. హేబర్ పద్ధతిలో ఉత్తేజకంగా ఉపయోగించే పదార్థం?

జ. మాలిబ్డినం

21. నైట్రోజన్, హైడ్రోజన్‌తో 500°C ఉష్ణోగ్రత, 200 ఎట్మాస్ఫియర్‌ల పీడనం వద్ద చర్య జరిపితే ఏర్పడే పదార్థం?

జ. అమ్మోనియా

22. అమ్మోనియాను తయారు చేయడానికి ఉపయోగించే పద్ధతి?

జ. హేబర్ పద్ధతి

23. ఏ ఉష్ణోగ్రత వద్ద నైట్రోజన్, ఆక్సిజన్‌తో కలిసి నైట్రిక్ ఆక్సైడ్‌ను ఏర్పరుస్తుంది?

జ. 3600°C

24. నైట్రోజన్ డయాక్సైడ్‌ను నీటిలో కరిగిస్తే ఏర్పడే రసాయనాలు?

జ. నైట్రస్ ఆమ్లం(HNO_2), నైట్రిక్ ఆమ్లం(HNO_3)

25. T.N.T. పూర్తి పేరు?

జ. ట్రైనైట్రో టోలిన్

26. నైట్రోగ్లిజరిన్ ఏ పదార్థం?

జ. పేలుడు పదార్థం

27. అల్ప ఉష్ణోగ్రతల వద్ద జరిగే చర్యలకు శీతలీకరణిగా ఉపయోగించేది?

జ. ద్రవ నైట్రోజన్

28. గాలి, ఆక్సిజన్, తేమ, నీరు వంటి పదార్థాలు ఆటంకాలుగా ఎదురయ్యే కొన్ని ప్రత్యేక చర్యలను ఏ వాతావరణంలో జరుపుతారు?

జ. నైట్రోజన్ వాతావరణం

29. గాలిలో నైట్రోజన్ శాతం?

జ. 78.32

30. యూరియా ఫార్ములా?

జ. NH_2CONH_2